
ఉమేశ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న స్నేహితులు, డిప్యూటీ డీఎంహెచ్‌వో

# స్నేహితుడికి అండగా నిలిచిన మిత్రులు

## రూ. 25 వేలు అందజేసిన డిప్యూటీ డీఎంహెచ్‌వో

బచ్చన్నపేట, జూన్ 19 : తమతో కలిసి పదేళ్లు చదువుకున్న స్నేహితుడు అకాల మరణం తమని కలిచి వేసిందని 1998-99 పదో తరగతి పూర్వవిద్యార్థులు అన్నారు. బచ్చన్నపేటకు చెందిన అవదూత ఉమేశ్ వైద్యశాఖలో పని చేస్తూ మృతిచెందాడు. దశదినకర్మను పురస్కరించుకుని సోమవారం ఆయన కుటుంబాన్ని డిప్యూటీ డీఎంహెచ్‌వో లగిశెట్టి అశోక్‌కుమార్ పరామర్శించారు. చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమేశ్ వైద్య వృత్తిలో అంకితభావంతో పని చేశారని , అందరితో అన్యోన్యంగా ఉండేవాడని, ఆయన మృతి కుటుంబానికి తీరనిలోటని ఆవేదన వ్యక్తం చశారు. అదేవిధంగా అతడితో కలిసి చదువుకున్న విద్యార్థులు ఉమేశ్ చనిపోయినప్పటి నుంచి దశదినకర్మ వరకు ఖర్చులు భరించిన స్నేహతులను స్థానికులు అభినందించారు. స్నేహితుడు తమ నుంచి విడిపోయినా ఆయన జ్ఞాపకాలు మమ్మల్ని విడిచి వెళ్లవని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురు కంటతడి పెట్టారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

# నాపై ఆరోపణలు రాజకీయ కుట్ర

## ప్రత్యర్థులు చేస్తున్నవి చీప్ పాలిట్రిక్స్

## ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి

## కూతురు తుల్జా భవానీరెడ్డి వివాదంపై స్పందించిన ఎమ్మెల్యే

జనగామ, జూన్ 19 (నమస్తే తెలంగాణ) : ఎన్నికలు దగ్గర పడడంతో రాజకీయ ప్రత్యర్థులు ఈసారి నా కూతురును అడ్డం పెట్టుకొని కుటుంబ తగాదాను చీప్‌ట్రిక్స్‌తో తప్పుడు ప్రచారం చేస్తున్నారని జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి అన్నారు. సోమవారం జనగామలో నిర్వహించిన హరిత్సోవ కార్యక్రమం వద్ద తన కుమార్తె తుల్జా భవానీరెడ్డి చేర్యాలలో తన పేరిట రిజిస్ట్రేషన్ జరిగిన భూమికి సంబంధించిన అంశంపై సోషల్ మీడియాలో వస్తున్న కథనాలపై ఎమ్మెల్యే స్పందించారు. 2014, 2018 ఎన్నికల సమయంలో తనపై అనేక కుట్రలు, కుతంత్రాలు జరిగాయి..అయినా సీఎం కేసీఆర్ టికెట్ ఇచ్చి ప్రజల వద్దకు పంపిస్తే రెండుసార్లు ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిపించి ప్రజలు ఆశీర్వదించారని చెప్పారు.



గతంలో బతుకమ్మ కుంట విషయంలో అప్పటి కలెక్టర్ దేవసేనతో ప్రెస్‌మీట్ పెట్టించి బద్‌నాం చేయాలని చూసినా తన గురించి అంతా తెలిసిన అధినేత కేసీఆర్ రెండోసారి టికెట్ ఇచ్చి పోటీ చేయాలని ఆదేశిస్తే ప్రజల ఆశీస్సులతో గెలిచానని ముత్తిరెడ్డి వివరించారు. నా బొందిలో ప్రాణం ఉన్నంత వరకు ప్రజా సేవలో ఉంటానని, సీఎం కేసీఆర్ ఆశీస్సులు, ప్రజల మద్దతు ఉన్నన్ని రోజులు జనగామ ఎమ్మెల్యేగా సేవ చేస్తానన్నారు. నా కట్టె కాలేది జనగామలోనే.. చితా భస్మాన్ని నియోజకవర్గంలోని అన్ని చెరువుల్లో కార్యకర్తలు ఊరూరా నిమజ్జనం చేయాలన్నదని నా కోరిక అని ఎమ్మెల్యే ముత్తిరెడ్డి భావోద్వేగంతో చెప్పారు. ఏ పనిచేసినా ప్రజల కోసం, రైతుల ప్రయోజనాల కోసం పనిచేశాను తప్ప నా పదవి అడ్డుపెట్టుకుని నేను ఏ అధికారిపై దురుసుగా ప్రవర్తించడం గానీ వ్యక్తిగత అవరాలకు వాడుకోవడం చేయలేదన్నారు. ఎమ్మెల్యే ముత్తిరెడ్డిపై ఎలాంటి అపవాదు లేకపోవడంతో తన కూతురుకు సంబంధించిన విషయాన్ని రాజకీయ ప్రత్యర్థులు వాడుకుంటూ మరోసారి కుట్రకు తెరలేపారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

జనగామ నియోజకవర్గం పరిధిలోని ప్రస్తుత సిద్దిపేట జిల్లా చేర్యాలలో 1402 సర్వే నంబర్ పరిధిలో తన బిడ్డ పేరిట 1200 గజాల స్థలం ఉందని, దీనిపై రాజకీయ ప్రత్యర్థులు కోర్టులో, లోక్ అదాలత్‌లో కూడా ఫిర్యాదు చేస్తే ప్రభుత్వం, ఇరిగేషన్ శాఖ సైతం ఇక్కడ ఎలావంటి కబ్జా లేదని స్పష్టం చేసిందని గుర్తు చేశారు. తనకు తెలియకుండా చేర్యాల భూమి రిజిస్ట్రేషన్ జరిగిందన్న అంశాన్ని తన కుమార్తె మరోసారి తనను అడిగిందన్నారు. తండ్రిగా కూతురుకు భూమి కొనుగోలు చేసి ఆమె పేరిట రిజిస్ట్రేషన్ చేయించానే తప్ప ఆమె నుంచి తీసుకోలేదని ఆయన స్పష్టం చేశారు. ప్రతీ కుటుంబంలో గొడవలు, ఆస్తి తగాదాలు ఉంటాయని అలాంటి వ్యక్తిగత, కుటుంబ అంశాలను రాజకీయాలకు వాడుకునేలా చిత్రీకరిస్తున్న వారి విజ్ఞతకే వదిలేస్తున్నానని పేర్కొన్నారు.


కాంగ్రెస్ నాయకులను బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న మంత్రి దయాకర్‌రావు

# బీఆర్‌ఎస్‌లో చేరిన కడవెండి కాంగ్రెస్ నాయకులు

## గులాబీ కండువా కప్పిన మంత్రి ఎర్రబెల్లి

దేవరుప్పుల, జూన్ 19. కడవెండి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సోమవారం పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో బీఆర్‌ఎస్‌లో చేరగా పంచాయత్‌రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ నుంచి బీఆర్‌ఎస్‌లో చేరిన వారిలో గ్రామ కమిటీ ఉపాధ్యక్షుడు పసునూరి సుధాకర్, సీనియర్ నాయకులు నక్క కొమురయ్య, పసునూరి సంపత్ ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధి, అమలవుతున్న సంక్షేమ పథకాలు, పాలకుర్తి నియోజకవర్గంలో మంత్రి ఎర్రబెల్లి చేస్తున్న అభివృద్ధిని చూసి కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్‌ఎస్‌లో చేరినట్లు తెలిపారు. బీఆర్‌ఎస్‌లో చేర్పించిన వారిలో గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకులు రైతు బంధు సమితి గ్రామ ఆకోర్డినేటర్ పోతిరెడ్డి లీనారెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ నక్క రమేశ్, ఏఎంసీ డైరెక్టర్ బాషిపాక భిక్షపతి ఉన్నారు. జడ్పీ చైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తీగల దయాకర్, యూత్ సభ్యుడు కోతి ప్రవీణ్, పరశురాములు, గ్రామస్తులు సులుగురు మహేశ్, రాజ్‌కుమార్ ఉన్నారు

# పూర్వ విద్యార్థుల సమ్మేళనం

చిల్పూరు,జూన్ 19 : మండలం కేంద్రంలోని శేష్రాది నిలయంలో ఏర్పాటు చేసిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం సోమవారం ఘనంగా జరుపుకున్నారు. చిల్పూరు మండల బీఆర్‌ఎస్ ఉపాధ్యక్షుడు వేల్పుల గట్టయ్య మాట్లాడుతూ 1994-95లో పదో తరగతి చదివిన తాము ఒకే వేదిపై కలుసుకుని తీపి జ్ఞాపకాలను పంచుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జ్యోతి, రజిత, గట్టయ్య, ప్రవీణ్‌కుమార్, సతీశ్, రాజేంద్రప్రసాద్, సునీల్, రాజు, ప్రకాశ్, శ్రీను, సంపత్, లింగయ్య, కుమార్, బాలరాజు, ఎల్లస్వామి పాల్గొన్నారు.


పాఠాలు బోధించిన గురువులతో పూర్వ విద్యార్థులు

# తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ

## 8 తులాల బంగారు, 25 తులాల వెండి ఆభరణాలు, రూ.75 వేల నగదు అపహరణ

## సంఘటనా స్థలాన్ని పరిశీలించిన ఏసీపీ, సీఐ


బాధితులతో మాట్లాడుతున్న ఏసీపీ, సీఐ

స్టేషన్ ఘన్‌పూర్, జూన్ 19: డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వాసుపత్రి సమీపంలో తాళం వేసి ఉన్న ఇంట్లో చోరి జరిగింది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం .. డివిజన్ కేంద్రానికి చెందిన పొన్నం లింగం, శ్రీలత దంపతులు శనివారం శ్రీలత తల్లిగారి గ్రామమైన ఐనవోలు మండలం సింగారం గ్రామానికి ఇంటికి తాళం వేసి వెళ్లింది. సోమవారం ఉదయం తిరిగి ఇంటికి రాగా గేటుకు వేసిన తాళం అలానే ఉన్నప్పటికి, గుర్తు తెలియని వ్యక్తులు గేటు దూకి లోపలి వెళ్లి ఇంటి తాళం పగలగొట్టారు. తల్లిగారింటి నుంచి ఇంటికి వచ్చిన బాధితులు బీరువా తెరిచి ఉండడం చూసి పోలీసులకు ఫిర్యాదు చేశారు. చోరీలో ఎనిమిది తులాల బంగారు, 25 తులాల వెండి ఆభరణాలతో పాటు రూ.75 వేల నగదును దొంగిలించినట్లు తెలిపారు. బాధితుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఏసీపీ డి.రఘుచందర్, సీఐ అల్లె రాఘవేందర్, ఎస్సై బండి శ్రవణ్‌కుమార్ సంఘటన స్థలాన్ని పరిశీలించారు. బాధితుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. క్లూస్ టీం ద్వారా ఆధారాలు సేకరించి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ రాఘవేందర్ వివరించారు.

# సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్సీ కడియం

చిల్పూరు, జూన్ 19 : మండలంలోని కృష్ణాజిగూడెం గ్రామానికి చెందిన దాసరి రాజుకు రూ.15 వేలు, తోటే చేరాలుకు రూ.15వేల సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను సోమవారం ఎమ్మెల్సీ కడియం శ్రీహరి హనుమకొండలోని తన క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలకు సంజీవిని సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అన్నారు. పేదలకు దేశంలో ఎక్కడా లేని సహాయం కేవలం తెలంగాణలో సీఎం కేసీఆర్ అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణాజిగూడెం బీఆర్‌ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు జక్కుల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.


సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్సీ కడియం శ్రీహరి

NAMASTHE TELANGANA CLASSIFIEDS
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

HOUSE FOR SALE
★GWMC అప్రూవ్డ్ లే-అవుట్ చింతగట్టు హన్మకొండలో విల్లా ప్లాట్లు 4-BHK డూప్లెక్స్ హౌజ్స్, 3-BHK ఇండిపెండెంట్ హౌజింగ్ ప్రాజెక్ట్‌లో బుకింగ్ ప్రారంభమైనది. సంప్ర: సోమేశ్వర్. సెల్: 8317534874.
NTW-854

కుడా లే-అవుట్ ప్లాట్లు అమ్మబడును
★GWMC పరిధి న్యూవెంచర్ చింతగట్టు, హన్మకొండ. LP No. 414/LO/3006/2023, ఆఫీస్: సుబేదారి, హన్మకొండ. సంప్రదించండి: T. స్వామి. సెల్: 9618331226.
NTW-857

CHANGE OF NAME
★I, Nagaiah Godishala S/o. Uppalaiah Aged 39 Years, Occ: Teacher, Peddamupparam Village, Danthalapally Mandal, Mahabubabad District of Telangana State - 506324., have Changed/ Corrected my name from NAGAIAH GODISHALA to GODISHALA NAGESH for all my records purposes.
NT-2511

WANTED


★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్దులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం. జీతం 16k to 18k ఏజెంట్ కమీషన్ 3k, Ph: 9640258899, 9640468899.
NT-307988

అతి తక్కువ ఖర్చు
అత్యధిక ప్రచారం

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

NAMASTHE TELANGANA CLASSIFIEDS
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

| HANAMKONDA | WARANAGAL |
| --- | --- |
| 9182777563 | 9182777556 |
| 9182777618 | 9182777557 |
| 9182777213 | 9182777558 |

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565